

మాట్లాడుతున్న మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

# రఘునందన్‌రావు టైం పాస్ ఎమ్మెల్యే

- అమాయక ప్రజలను మోసం చేసి గెలిచిన బీజేపీ ఎమ్మెల్యే
- మళ్లీ ఎన్నికలు వస్తున్నాయి ప్రజలు జాగ్రత్తగా ఉండాలి
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ

చేగుంట,అక్టోబర్24: దుబ్బాకకు టైం పాస్ ఎమ్మెల్యే దొరికాడని, అమాయక ప్రజలను మోసం ఎమ్మెల్యే రఘునందన్ రావు గత ఎన్నికల్లో అనేక మాయ మాటలు చెప్పి గద్దెనెక్కి, పైసా పని చేయ కుండా అంతా తానే చేసినట్లు ఫొటోలకు ఫోజులు తప్ప చేసిందేమీలేదని మెదక్ పార్లమెంట్ సభ్యులు,దుబ్బాక బీఆర్‌ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నా రు. మళ్లీ ఎన్నికలు వస్తున్నాయని, ఎన్ని కల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చని ఎమ్మె ల్యేతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పేర్కొ న్నారు. చేగుంట మండలంలోని వడి యారం గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో మంగళ వారం చేగుంట మండలం పులిమామిడి మాజీ సర్పంచ్ నాయిని రాజ్‌గోపాల్, భారతీయ కిసాన్ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు సత్తురాజిరెడ్డి తన అనుచ రులతో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. రుక్మా పూర్ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ మ్యాకల వెంకటస్వామి, రెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ గర్ధాస్ రామారావుతో పాటు, చేగుంట, నార్సింగి మండలాల బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి సుమారు 6వందలకు పైగా ఎంపీ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీ ప్రభాకర్‌రెడ్డి పార్టీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడు తూ బీఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధికి కొత్త పాత లేకుండా కార్యకర్తలు, సైనికుల సమన్వ యంతో పని చేయాలన్నారు. దుబ్బాక బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అమా యక ప్రజలను మోసపూరిత మాటలతో మోసం చేసి గెలిచారన్నారు. ఎమ్మెల్యే నియోజక వర్గంలో అభివృద్ధి చేయకుండా టైం పాస్ చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీ నుంచి నేరుగా డబ్బులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ప్రజలను మోసం చేశాడన్నారు. అనేక హామీలు ఇచ్చిన రఘునందన్‌రావు ఇప్పుడు కొత్త కొత్త ఆలోచనలతో అన్ని రకాల తాయిలాలు ఇచ్చే పనిలో పడ్డారని, వాటికి మోస పోకుండా ప్రజలు జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. బీజేపీకి క్యాడర్ లేదు, కాంగ్రెస్‌కు లీడర్ లేదని, నియోజకవర్గంలో కొంతమంది నాయకులను కొనుగోళ్లు చేయడమే పనిగా పెట్టుకున్నరన్నారు. తెలంగాణ సీఎం కేసీ ఆర్, బీఆర్‌ఎస్ కేవలం ప్రజా సంక్షేమ పార్టీ, పేదలకు, రైతులకు ఉపయోగపడే విధంగా రైతు బంధు, రైతు బీమా, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, 24 గంటల వ్యవ సాయానికి విద్యుత్ సౌకర్యం, సాగు నీరు, ఇంటింటికీ తాగునీరు, కల్యాణలక్ష్మీ, విద్య, వైద్యం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలుచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ప్రభుత్వాని మరోసారి దీవించేందుకు గ్రామాల్లోని ప్రజలు ఆలోచించాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పట్టం కట్టేలా నాయకులు, కార్యకర్తలు గడపగడపకూ పోయి, సంక్షేమ పథకాల గురించి వివరించాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర యువజన నాయ కుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, చేగుంట, నార్సింగి ఎంపీపీలు మాసుల శ్రీనివాస్, చిందం సబిత, జడ్పీటీసీలు ముదాం శ్రీని వాస్, బాణాపురం క్రిష్ణారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మంచికల శ్రీనివాస్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, దౌల్తాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్, ఇబ్రహీంపూర్ సొసైటీ మాజీ చైర్మన్ చైర్మన్ కొమండ్ల నారాయణరెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు జింక శ్రీని వాస్, వైస్ చైర్మన్లు పట్నం తానీషా, తీగుల్ల ఆంజనేయులు, టెలికాం బోర్డు మాజీ సభ్యులు అంచనూరి రాజేశ్, తీగుల్ల వేణు గోపాల్‌శర్మ, వడియారం సర్పంచ్ వడ్డెపల్లి తిరుమల నర్సింహులు, మైనార్టీ నాయ కులు నదీంతో పాటు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



వడియారం గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో మెదక్ ఎంపీ, దుబ్బాక అసెంబ్లీ బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చేరిన వివిధ పార్టీల నాయకులు



దుబ్బాకలో ఎఫ్‌ఎస్‌టీపీ పీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కేంద్రం

- పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యానికి పెద్దపీట
- దుబ్బాకలో మానవ విసర్జిత వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం ఏర్పాటు



# మానవ వ్యర్థాలతో ఎరువుల తయారీ

దుబ్బాక, అక్టోబర్ 24: బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో పట్ట ణాలు, పల్లెలు అభివృద్ధిలో పరుగులు పెడుతున్నాయి. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలు అభివృద్ధి మార్గాలుగా మారాయి. పచ్చదనం, స్వచ్ఛతలో పల్లెలు, పట్టణాలు పోటీ పడు తున్నాయి. పట్టణాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు జోరం దుకున్నాయి. మానవ వ్యర్థాలను ఉపయోగించుకు నేందుకు ఎఫ్‌ఎస్‌టీపీ ప్లాంట్ దోహదపడనున్నది. బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధంతో ప్రతి ఇంటిలో మరుగుదొడ్డి తప్పనిసరిగా మారింది. మరు గుదొడ్లలో నిండిన విసర్జన వ్యర్థాలతో ఎరువులు తయారు చేసి, పొలాలో వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది.





దుబ్బాక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ఉన్న చెత్త సేకరించే బండ్లు

### మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం

మానవ విసర్జితాల ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం (ఎఫ్‌ఎస్‌టీపీ- పీకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్) నిర్మిం చనున్నారు. ఇందులో భాగంగా .. దుబ్బాక పట్టణ శివారులోని దుబ్బాక-హబ్షీపూర్ రోడ్డు నుంచి దుంపలపల్లికి వెళ్లే మార్గంలో ఒక ఎకరం స్థలంలో పట్టణ ప్రగతి నిధుల్లోంచి రూ.73 లక్షలతో మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాన్ని నిర్మించారు. రెండేండ్ల కిందట ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు ప్లాంటు నిర్మాణ పనులకు శంకుస్థాప చేశారు. హైదరాబాద్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) వారి ఆధ్వ ర్యంలో అధికారులు టెండరు ఖరారు చేసి, ప్లాంటును పక్కా నాణ్యతా ప్రమాణాలతో నిర్మించారు.

### ప్రజారోగ్యమే లక్ష్యంగా..

మన ఆరోగ్యం- మన చేతుల్లోనే నినాదంతో ప్రజలకు అవగాహన పెంపొందిస్తున్నారు. ఇండ్లలో నిండిన సెప్టిక్ ట్యాంకుల నుంచి మల వ్యర్థాలను ట్యాంకర్ల ద్వారా ఈ కేంద్రానికి తరలించనున్నారు. వివిధ పద్ధ తుల్లో వ్యర్థాలను దశల వారీగా శుద్ధి చేస్తారు. వాటితో సేంద్రియ ఎరువులు తయారు చేస్తారు. ఆ ఎరువును పొలాల్లో విరివిగా వినియోగించుకోవచ్చు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషితో బహిరంగ మల, మూత్ర విసర్జన నిషేధించడంతో రాష్ట్రంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మాణం తప్ప నిసరిగా మారింది. దీంతో బహిరంగ మల విసర్జన తగ్గి, ఇండ్లలో వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం పెరి గింది. ఇండ్లలో నిండిన మరుగుదొడ్లకు సంబంధించిన సెప్టిక్ ట్యాంకుల నుంచి మలాన్ని కొందరు వ్యాపా రులు ట్యాంకర్ల ద్వారా రవాణా చేస్తూ, పట్టణ శివారు ప్రాంతాలు, చెరువు, కుంటల్లో వదిలేయడంతో పలు అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. దీంతో ప్రజలు అనారోగ్యం, వ్యాధుల బారిన పడుతున్నారు. పర్యావరణం కలుషితం అవుతున్నది. దీంతో జీవరా శులకు సమస్యగా మారింది. ప్రజా ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీల్లో మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రాలు నిర్మిస్తున్నది. వృథాగా పారపోసే మానవ వ్యర్థాలతో ఎరువుల తయారీ, పర్యావరణ పరిరక్షణ తోపాటు మున్సిపల్‌కు ఆదాయ వనరుగా మారను న్నది.

### ఆరు రకల యంత్రాలు

దుబ్బాకలో మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ కేంద్రం నిర్మాణ పనులు పూర్తి కావడంతో ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్రంలోని ప్లాంట్‌లో నాలుగు గదుల నిర్మాణంతో పాటు అందులో ఘన వ్యర్థాల శుద్ధీకరణకు సంబంధించిన ఆరు రకల యంత్రాలను బిగించారు. ట్రాన్స్‌ఫర్ స్టేషన్, క్లారిఫైయర్, ఎయిర్ బ్లోయర్, థర్మల్ ప్రాసెసింగ్ మీటర్లు, కన్వేయర్ మోటార్లు, స్లడ్జ్ స్క్రూ కన్వేయర్ యంత్రాలు ఏర్పాటు చేశారు. నీటి వ్యర్థాల నిల్వకు మూతలతో కూడిన సంపులు నిర్మించారు. కేంద్రంలో పిచ్చి మొక్కలు లేకుండా చదునుచేసి, ప్లాంట్‌లో ఆహ్లాదకరంగా ఉండేందుకు పూల మొక్కలు పెంపొందించేందుకు దృష్టి సారించారు. ప్లాంట్ రక్షణగా కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మించారు. త్వరలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేపడుతున్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే స్వచ్ఛత కార్యక్రమాలు



బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే తెలంగాణలో మున్సిపాలి టీలు, గ్రామాలు ప్రగతి బాట పట్టాయి. సీఎం కేసీఆర్ ప్రవే శపెట్టిన పట్టణ, పల్లె ప్రగతి కార్యక్రమాలు స్వచ్ఛత, అభి వృద్ధికి ఎంతగానో దోహదపడ్డాయి. మున్సిపల్, ఐటీ శాఖల మంత్రి కేటీఆర్ పట్టణాభివృద్ధిలో నూతన ఒరవడి సృష్టించారు. దుబ్బాకలో ఎఫ్‌ఎ స్‌టీపీ (మానవ ఘన వ్యర్థాల శుద్ధీకరణ) కేంద్రం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం. స్వచ్ఛ దుబ్బాకలో ఈ కేంద్రం ఎంతగానో దోహదపడను న్నది. ప్రజారోగ్యంతోపాటు పర్యావరణ పరిరక్షణ వంటి ప్రయోజనాలుంటాయి. ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు సహకారంతో దుబ్బాక అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తున్నది.

\- కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ ఎంపీ

### త్వరలోనే ఎఫ్‌ఎస్‌టీపీ కేంద్రం ప్రారంభం



దుబ్బాకలో ఎఫ్‌ఎస్‌టీపీ కేంద్రం ఏర్పాటు సంతోష కరం.మానవ ఘన వ్యర్థాల (ఎఫ్‌ఎస్‌టీపీ) కేంద్రం ఏర్పాటు చేయడం సంతోష కరం. పట్టణ ప్రగతి నిధులు రూ.73 లక్షలతో ఎఫ్‌ఎస్‌టీపీ ప్లాంట్ నిర్మించాం. కేంద్రంలో శుద్ధీకరణ గదులు, యంత్రాలు బిగించాం. త్వరలోనే మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. స్వచ్ఛ దుబ్బాక కోసం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు పాలకవర్గం, సిబ్బంది కృషితోపాటు ప్రజలు సహకారం ఎంతగానో ఉన్నది. దీంతో మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం.

\- గన్నే వనితాభూంరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్, దుబ్బాక

# తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై కేసు

దుబ్బాక, అక్టోబర్ 24: దుబ్బాక మండలం పెద్ద చీకోడు గ్రామంలో చీకోడు సాటింపు అనే వాట్సాప్ గ్రూప్‌లో వివిధ వర్గాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టడంతోపాటు ప్రజా శాంతికి భంగం కలిగించిన ఓ వ్యక్తిపై దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై ఎస్సై గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్ద చీకోడు గ్రామానికి చెందిన పున్నపు రాజు తమ గ్రామానికి చెందిన 'చీకోడు సాటింపు' వాట్సాప్ గ్రూప్‌లో సీఎం కేసీఆర్ ఫొటోకు శ్రద్ధాంజలి అంటూ రైటప్‌లతో ఫొటోలు, వీడియోలు పోస్టు చేశాడు. ఈ విషయంపై గ్రామంలో రాజకీయ వర్గాల మధ్య గొడవలకు దారి తీసింది. దీంతో ప్రజల మధ్య ఆందోళనకు కారణమయ్యాడని ఆ గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లేశ్ దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఎంపై ఇలాంటి పోస్టులు పెట్టడంతో రాష్ట్ర ప్రజలు భయాందోళనలకు గురవుతారని, దీంతోపాటు అల్లర్లకు దారి తీసే విధంగా పోస్టు చేసిన నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గంగరాజు తెలిపారు.

# రూ. 1.50 లక్షల నగదు స్వాధీనం



నగదు రసీదును అందజేస్తున్న ఎస్సై శివానందం

తూప్రాన్, అక్టోబర్ 24: సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్న రూ.1.50 లక్షల నగదును తూప్రాన్ పోలీసులు మంగళ వారం స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో తూప్రాన్ టోల్‌ప్లాజా వద్ద పోలీసులు తనిఖీల్లో నిర్మల్ పట్టణా నికి చెందిన గజానంద్ చౌహాన్ రూ.1.50 లక్షల నగదును హైదరాబాద్ నుంచి నిర్మ ల్ తరలిస్తున్నాడు. వాహన తనిఖీల్లో భా గంగా గజనంద్ చౌహాన్ కారులో రూ. 1.50 లక్షల నగదును పోలీసులు గుర్తించారు. సరైన ఆధారాలు చూపని కార ణంగా నగదు సీజ్ చేసి, రసీదు అందజేసినట్లు ఎస్సై శివానందం తెలిపారు.